## ప్రజారోగ్యమే లక్ష్యంగా

# శ్రీబాలాజీ హాస్పిటల్

### శ్రీబాలాజీ హాస్పిటల్ అధినేత డా.జి.శ్యామ్‌కుమార్

**శ్యామ్,నవంబర్6(కెరటం ప్రతినిధి)**

ప్రజారోగ్యమే పరమావధిగా, పేద, మధ్యతరగతి ప్రజలకు అతితక్కువకే నాణ్యమైన వైద్యం అందించడంలో శ్రీబాలాజీ హాస్పిటల్ ఎప్పుడూ ముందు వరుసలోనే ఉంటుందని శ్రీ బాలాజీ హాస్పిటల్ అధినేత, ప్రముఖ పల్మనాలజీ వైద్య నిపుణులు డా.జి.శ్యామ్‌కుమార్ అన్నారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం సర్వారం పంచాయతీ పరిధిలో శ్రీబాలాజీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరానికి వివిధ ప్రాంతాలనుండి ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా సుమారు 150మందికి ఉచితంగా పల్మనరీ ఫంక్షన్ టెస్ట్(పీఎఫ్‌టీ), ఊపిరితిత్తుల సామర్థ్య పరీక్షలు, గుండెకు సంబంధించి ఈసీజీ పరీక్షలు, ఉచితంగా షుగర్ వ్యాధి, బీపీ పరీక్షలు నిర్వహించారు. అనంతరం పలువురికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా.శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు అనారోగ్య సంబంధమైన సమస్యలతో ఇబ్బందులు పడకుండా ఉండేలా ప్రతీ ఏడాది శ్రీబాలాజీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజలు ప్రస్తుత చలికాలంలో తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని అన్నారు. ముఖ్యంగా



ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధి గ్రస్తులు చల్లని ప్రదేశాలకు దూరంగా ఉండాలని అన్నారు. వేడినీరు సేవించాలని అన్నారు. దగ్గు, ఆయాసం, నీరసం, శ్వాస తీసుకోవడంతో ఇబ్బందులు తలెత్తితే వెంటనే వైద్యుని సంప్రదించాలని అన్నారు. సీజనల్‌గా వచ్చే వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ జి. మురళీ కృష్ణ, దంతవైద్యనిపుణులు డా. టి.షర్మిల, జనరల్ మెడిసిన్ వైద్యులు డా. కిరణ్‌సాయికుమార్, హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






## అండగా ఉంటాం...

# అధైర్యపడకండి

- మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం
- మిత్రుడు చనిపోయాడని తెలుసుకొని, ఇంటికి వచ్చి, పరామర్శ

**కల్లూరు, నవంబర్06(కెరటం న్యూస్)**

ఖమ్మం జిల్లా కల్లూరు మండల పరిధిలో పెద్ద కోరుకొండి గ్రామానికి చెందిన తాళ్లూరి బాలకృష్ణ ఇటీవల గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకున్న స్నేహితులు బాలక్రిష్ణ కుటుంబానికి అండగా ఉంటామని ముందుకు వచ్చారు. 2005 ఏన్కూర్ గురుకుల





పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న బాలకృష్ణ స్నేహితులు అందరూ కలిసి బాలకృష్ణ పిల్లలు ఆర్థికంగా ఇబ్బంది పడకూడదని ఆ కుటుంబానికి చేయూత నందించాలని నిర్ణయించుకున్నారు. ఆదివారం బాలకృష్ణ నివాస గృహానికి వెళ్లి స్నేహితుని కుటుంబ పరిస్థితులు తెలుసుకొని స్నేహితులు, ఇతర సీనియర్ల సాయంతో 70 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. భవిష్యత్తులో ఏ కష్టం వచ్చినా అండగా ఉంటాం అధైర్యపడకండి మేమున్నామంటూ బాలకృష్ణ భార్య పిల్లలకు ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ మిత్రులు ఖమ్మం జిల్లా సాంకేతిక ఉద్యాన అధికారి జి సందీప్ కుమార్, రాజా, అంజయ్య ,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తుల అన్నదానానికి

# ఎంపీ రవిచంద్ర వితరణ



**ఖమ్మం బ్యూరో, నవంబర్5, కెరటం న్యూస్**

అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో నగరంలోని వీడీవోస్ కాలనీలో నిర్వహిస్తోన్న అన్నప్రసాద వితరణ (అన్నదానం) కు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర భూరి విరాళం అందజేశారు. అన్నదానానికి అవసరమైన పలు నిత్యావసర సరుకులను ఆయన సమకూర్చారు. ఈ సరుకులను శనివారం ఎంపీ రవిచంద్ర తనయుడు వద్దిరాజు నిఖిల్ అయ్యప్ప భక్తుల సమక్షంలో నిర్వాహకులకు అందజేశారు. తొలుత ఆయనకు స్వాములు ఘన స్వాగతం పలికి.. పీఠం లోనికి తోడ్కొని వెళ్లారు. అక్కడ అభిషేకం, పూజలు నిర్వహించి అన్నదానం ప్రారంభించారు. నిఖిల్ స్వయంగా అయ్యప్ప భక్తులకు వడ్డించి.. వారి ఆశీస్సులు స్వీకరించారు. అయ్యప్ప భక్తుల ఆకలి తీర్చడం కోసం పెద్ద మనసుతో అన్నదానానికి అవసరమైన సరుకులు అందజేసిన ఎంపీ రవిచంద్రకు పీఠం నిర్వాహకులు, అయ్యప్ప భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఠం వ్యవస్థాపకులు తాండ్ర రాంప్రసాద్ గురుస్వామి, పగడాల కిషోర్, శీలంశెట్టి జానకిరామ్, గుత్తా శేఖర్, శీలం గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్పీ లో 100 కుటుంబాలు చేరిక



**ఖమ్మం బ్యూరో, నవంబర్5, కెరటం న్యూస్**

బహుజన సమాజ్ పార్టీలో నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామంలో వడ్లమూడి రాజా ఆధ్వర్యంలో 100 కుటుంబాలు బీఎస్పీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు డా.అల్లిక వెంకటేశ్వరరావు సమక్షంలో బీఎస్పీలో భారీగా చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బహుజన సమాజ్ పార్టీ గొప్పగా ముందుకు పోతోందన్నారు. మునుగోడు ఉపఎన్నికల్లో బిఎస్పీని గెలవకుండా ఉండే విధంగా అన్ని ఆధిపత్య కుల పార్టీలు పెద్ద ఎత్తున మద్యం, డబ్బులు విచ్చలవిడిగా పంచారని అన్నారు. ఎన్నికల కమిషన్ ఉప ఎన్నికల నిర్వాహణలో పూర్తి స్థాయిలో విఫలం కావడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బహుజన సమాజ్ పార్టీ మరింత పెరిగి అధికారం లోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా పాలేరు నియోజకవర్గంలో నీలి జెండా ఎగరేస్తామని బహుజన రాజ్యం సాధిస్తామని దీనికోసం బీసీలు ఎస్సీ ఎస్టీలు బహుజన్ సమాజ్ పార్టీలో భారీగా చేరి బహుజన ఉద్యమాన్ని బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు చావాగాని వెంకటనాగప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి.వీరస్వామి, నాయకులు వీరబాబు తదితరులు పాల్గొని ప్రసంగించారు. రాజేశ్వరపురం గ్రామానికి చెందిన వడ్లమూడి బాబు, బత్తిని వీరయ్య, బొజ్జ వెంకన్న, వడ్లమూడీ వెంకట్రావ్, వడ్లమూడీ. మరియమ్మ, నామవరపు, ప్రమీల, బొజ్జ లింగమ్మ, బత్తిని రమాదేవి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

